# అన్ని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నా

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- కట్టంగూర్, నకిరేకల్ మండలాల్లో అభివృద్ధికి పనులకు శంకుస్థాపన
- గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేత



కట్టంగూర్ : గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, అక్టోబర్ 4 : నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతూ ఆదర్శంగా తీర్చిద్దిదుతున్నానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని పామనుగుండ్లలో రూ.20 లక్షలతో హెల్త్ సబ్ సెంటర్, రూ.3 కోట్లతో మల్లారం–అయిటిపాముల బీటీ రోడ్డు, ఎరసానిగూడెంలో రూ. కోటితో బీటీ రోడ్డు, రూ.3.50కోట్లతో పరడ–ఏపీ లింగోటం బీటీ రోడ్డు, కట్టంగూర్‌లోని పెద్దవాగుపై రూ.4కోట్లతో రెండు బ్రిడ్జి నిర్మాణ పనులు, కురుమర్తిలో రూ.68లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వైవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో 277 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు, బతుకమ్మ చీరలు, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల ప్రమే యం లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. 65 ఏండ్లలో చేయని అభివృద్ధిని పందేండ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, జడ్పీటీసీ తరాల బలరాములు, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, తాసీల్దార్ స్వప్న, సర్పంచులు వడ్డె సైదిరెడ్డి, సిరిగిరెడ్డి వినోదాశేఖర్‌రెడ్డి, పుట్ట సుజనా వెంకట్‌రెడ్డి, దాసరి సంజయ్‌కుమార్, గుర్రం సైదులు, ఎంపీటీసీ రాజ్యలక్ష్మీప్రసాద్, పురుషోత్తం పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ ఏపీఎం చౌగోని వినోద, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు జానీ పాషా, ఉప సర్పంచులు చెరుకు నర్సింహ, ఆకిటి వెంకన్న, అంతటి శ్రీను, చౌగోని జనార్దన్, పెద్ది బాలనర్సయ్య, రెడ్డిపల్లి మనోహర్, శ్రీరామోజు సత్యనారాయణ పాల్గొన్నారు.

### నకిరేకల్‌లో ..

నకిరేకల్ : మండలంలోని కడపర్తి, నోముల, గోరెంకలపల్లి, మంగళపల్లి హెల్త్ సబ్ సెంటర్లకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం నకిరేకల్ పట్టణంలో టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి మినీస్టేడియం రోడ్డులో మురుగు కాల్వ నిర్మాణం, మినీట్యాంక్ బండ్‌పై ప్రహరీ నిర్మాణం, తాటికల్‌రోడ్డులో సీసీరోడ్డు, మురుగు కాల్వ నిర్మాణం, షాదీఖాన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్‌గౌడ్, మార్కెట్‌కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గొర్ల సరితావీరయ్య, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, తాసీల్దార్ గుగులోతు ప్రసాద్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, పట్టణాధ్యక్షులు సైదిరెడ్డి, మైనార్టీ నాయకులు ఎండీ జాఫర్, మోయిజ్, అమీర్‌పాషా పాల్గొన్నారు.

- నకిరేకల్ పట్టణంలోని తాటికల్ రోడ్డులో రూ. కోటి తో నిర్మించిన పద్మశాలీ కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బుధవారం ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. నిరుపేద పద్మశాలీలు ఖర్చులు తగ్గించుకునేందుకు వీలుగా ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. పద్మశాలీలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, తనను మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్, జిల్లా పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ, జిల్లా నాయకులు జెల్ల భిక్షం, రాపోలు దత్తాగణేశ్, సంఘం నకిరేకల్ పట్టణాధ్యక్షులు దుస్సా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన్ ఉపాధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, కోశాధికారి కరెంకొండ కిషన్, ప్రతినిధులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో మెగా జాబ్ మేళా

- టాస్క్, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు
- రిక్రూట్‌మెంట్‌కు 25 కంపెనీలు హాజరు
- పాల్గొన్న 1800 మంది నిరుద్యోగ యువత
- యువత భవిష్యత్‌కు ఎన్‌బీఆర్ ఫౌండేషన్ బాసట : మండలి చైర్మన్ గుత్తా



మిర్యాలగూడ: జాబ్‌మేళాలో మాట్లాడుతున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 4: మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎన్‌బీఆర్ ఫౌండేషన్ జాబ్‌మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగుల భవితకు భరోసా కల్పించడం అభినందనీయమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు టీఎన్ఆర్ గార్డెన్స్‌లో బుధవారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా 25 కంపెనీలతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ తన తండ్రి పేరుమీద ప్రజలకు, యువతకు అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ వేలాది మంది విద్యార్థులు శిక్షణ కోసం హైదరాబాద్‌కు, ఇతర జిల్లా కేంద్రాలకు వెళ్లి వసతి కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయకుండా ఫౌండేషన్ ద్వారా ప్రతి ఏటా మంచి ఫ్యాకల్టీతో ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్‌ను అందించడంతో వారికి మేలు జరుగుతుందన్నారు. జాబ్‌మేళాలో ఇంజినీరింగ్, ఐటీ, ఫార్మసీ, బ్యాంకింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టెలికాం, మార్కెటింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫైనాన్స్, సెక్యూరిటీ, డ్రైవర్స్ మొదలైన ఉద్యోగాల భర్తీలో 25 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. కాగా జాబ్‌మేళాలో దాదాపుగా 1800 మంది నిరుద్యోగులు పాల్గొనగా, 232 మందికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీర కోటిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, నాయకులు ఆంగోతు హాతీరాం నాయక్, ధర్మపాల్‌రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, బాసానిగిరి, గడగోజు ఏడుకొండలు, మట్టపల్లి సైదులు యాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, చౌగాని భిక్షంగౌడ్, పులి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



జాబ్‌మేళాకు హాజరైన యువతీ, యువకులు

## వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ పరేడ్‌కు ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఎంపిక




హాజరైన ఉమ్మడి జిల్లాలోని కళాశాలల వలంటీర్లు, రాష్ట్ర అధికారులు

రామగిరి, అక్టోబర్ 4: నల్లగొండలోని ఎంజీయూలో బుధవారం భారత ప్రభుత్వం క్రీడలు అండ్ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ పరేడ్ ఎంపిక నిర్వహించారు. ఎంజీయూ అనుబంధ కళాశాలల నుంచి హాజరైన ఎన్ఎస్ఎస్ వలంటీర్లుకు తొలుత రన్నింగ్, పరేడ్ పోటీలు నిర్వహించి తదుపరి కమ్యూనికేషన్ స్కిల్స్, భాష నైపుణ్యాలు, నృత్య, నాయకత్వ, ఇతర అంశాల్లో ప్రతిభ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ రాష్ట్ర డిప్యూటీ అధికారి డాక్టర్ గీత, ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.మద్దిలేటి ప్రతిభ ఆధారంగా ముగ్గురు మహిళా వలంటీర్ల ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎ స్ఎస్ రాష్ట్ర కార్యాలయ యూత్ ఆఫీసర్ సైదానాయక్, ఎన్ఎస్ఎస్ పీఓలు మాధవి, మీనమ్మ, భావన, స్పోర్ట్స్ బోర్డు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.మురళి, డాక్టర్ వై.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## మూసీకి 1,724 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

కేతేపల్లి, అక్టోబర్ 4 : మూసీ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం 1724.29 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది.ప్రాజెక్టు 2 క్రస్ట్ గేట్ల ద్వారా 1253.34 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. కుడి కాలువకు 244.35 క్యూసెక్కులు వెళ్తుండగా, ఎడమ కాలువకు 122.17 క్యూసెక్కులు వెళ్తుంది.మొత్తం 1693.34 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు(4.46 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 644.59 అడుగులు (4.359 టీఎంసీలు) ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తులు

నల్లగొండ, అక్టోబర్ 4: రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్, మైనార్టీల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఎస్‌బీఐ–ప్రొహిబేషనరీ ఆఫీసర్ పరీక్ష కోసం 2023–24 విద్యా సంవత్సరంలో జిల్లాలో 100 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు మైనార్టీ సంక్షేమ అధికారి విజేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మైనార్టీ అభ్యర్థులు ఈ నెల 10వ లోపు కలెక్టరేట్‌లోని మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.వివరాల కోసం 9494345471 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు

## అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి

**కట్టంగూర్ మండల సమావేశంలో ఎంపీపీ ముత్తి లింగయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ముత్తి లింగయ్య

కట్టంగూర్, అక్టోబర్ 4: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధి కోసం పని చేయాలని ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య సూచించారు. కట్టంగూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా పలు శాఖల అధికారులు తమ నివేదికను సభలో చదివినించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో జడ్పీటీసీ తరాల బలరాములు, ఎంపీడీఓ పోరెళ్ల సు నీత, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ్మా, సర్పంచులు ఫోరం మండలాధ్యక్షుడు గుర్రం సైదులు, ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షుడు పాలడుగు హరికృష్ణ. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఏపీఓ కడెం రాంమోహన్, ఏపీఎం చౌగోని వినోద, ఏఓ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

## ‘బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా బూత్ కమిటీలు పనిచేయాలి ’



రామన్నపేట: జనంపల్లిలో ఏర్పాటు చేసిన బూత్‌కమిటీతో బీఆర్ఎస్ నాయకులు

రామన్నపేట, అక్టోబర్4: బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా బూత్ కమిటీలు పనిచేయాలని పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి అన్నారు.మండలంలోని జనంపల్లి గ్రామంలో బుధవారం బూత్‌కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను, అభివృద్ధిని గడప గడపకూ వెళ్లి వివరించాలన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కార్యక్రయంలో సర్పంచ్ రేఖయాదయ్య, ఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి పోశబోయిన మల్లేశం, బూత్ కమిటి బాధ్యులు బందెల రాములు, కన్నెబోయిన బలరాం, ఆవుల నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ దామోదర్‌రెడ్డి ఉన్నారు.

## గృహలక్ష్మి ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత

కేతేపల్లి, అక్టోబర్ 4 : మండలంలోని ఇనుపాముల గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు జడ్పీటీసీ బొప్పని స్వర్ణలతాసురేశ్ బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి, శివాలయ కమిటీ చైర్మన్ కానుగు యాదగిరిగౌడ్, వార్డు సభ్యులు పసల ప్రేమ్‌కుమార్, నాయకులు బొజ్జఅరవింద్, ఎం.రాగ్ని, బి.సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.